నీజ్ చేసిన గంజాయిని పరిశీలిస్తున్న ఎస్పీ డాక్టర్ పి. శబరీశ్

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

ములుగు ఎస్పీ శబరీశ్

ములుగురూరల్, జనవరి 21 : యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎస్పీ డాక్టర్ పీ శబరీష్ అన్నారు. మంగళవారం జిల్లాలో పట్టుబడిన గంజాయిని దహనం చేసేందుకు హనుమకొండ జిల్లా సుబేదారిలోని కాకతీయ మెడికల్ సర్వీసెస్ సెంటర్‌కు పంపించారు. ముందుగా ఎస్పీ నీజ్ చేసిన గంజాయిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో 18 కేసుల్లో పట్టుబడిన 80 కిలోల 23 గ్రాముల గంజాయిని నీజ్ చేసినట్లు తెలిపారు. గంజాయి డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో గంజాయిని అక్కడ దహనం చేసినట్లు చెప్పారు. మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని నిరోధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డీసీఆర్బీ డీఎస్పీ కిశోర్‌కుమార్, సీసీఎస్ సీఐ రమేశ్, తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్, డీఎసీఆర్బీ ఎస్సై జగదీశ్, ములుగు ఎస్సై లక్ష్మారెడ్డి, ఆర్ఎస్సై సంపత్ రావు పాల్గొన్నారు.

మొదటి రోజు గ్రామ సభలు విజయవంతం

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్, జనవరి 21: జిల్లాలో మొదటి రోజు నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలు విజయవంతమయ్యాయని కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు. మంగళవారం ఆయన అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపికకై మొదటి రోజు నిర్వహించిన 72 గ్రామసభలు విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు. మిగిలిన మూడు రోజులు ఇదే స్ఫూర్తితో గ్రామసభలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డీఏవో విజయభాస్కర్, డీఆర్డీవో నరేశ్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నూతన రేషన్ కార్డుకు 3408 మంది దరఖాస్తు

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 64 గ్రామ పంచాయతీలు, భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 8 వార్డుల్లో మంగళవారం గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను అందించడానికి లబ్ధిదారులను నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ ఒక ప్రకటన లో తెలిపారు. మంగళవారం మొదటి రోజు నిర్వహించిన సభలలో రైతు భరోసాకు 92 మంది, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు 1206 మంది, నూతన రేషన్ కార్డులకు 3408 మంది, ఇందిరమ్మ ఇండ్లకు 105 మంది కొత్తగా దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు.

మృతుల కుటంబాలకు సిరికొండ పరామర్శ

టేకుమట్ల, జనవరి 21 : మండలంలోని దుబ్యాల గ్రామానికి చెందిన బీఎస్పీ ఈసీ మెంబర్ సంగి రవి తండ్రి రత్నం, బిల్లకంటి రమణమ్మ ఇటీవల మృతి చెందగా శాసన మండలి ప్రతి పక్షనేత సిరికొండ మధుసూదనాచారి మంగళవారం వారి చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంతకు ముందు అదే గ్రామానికి బీఆర్ఎస్ నాయకుడు గట్టు రవి తల్లి నర్సమ్మ అనారోగ్యంతో బాధపడుతుండగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట కార్మికశాఖ మండల అధ్యక్షుడు నేరేళ్ల రామకృష్ణగౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొలిపాక రాజయ్య, నేరేళ్ల శ్రీనివాస్, పొన్నం చంద్రయ్య, లింగంపల్లి ప్రభాకర్‌రావు, తోట సాగర్, దొడ్ల కోటి, నేరేళ్ల చరణ్‌గౌడ్, అనవేన రమేశ్, సారయ్య ఉన్నారు.



మాట్లాడుతున్న శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి

మేం అర్హులం కాదా ?

గందరగోళంగా గ్రామ సభలు

- పథకాల జాబితాలపై ప్రజల అభ్యంతరాలు
- అధికారులు, ప్రజా ప్రతినిధులను నిలదీసిన ప్రజలు
- అనర్హులను తొలగించాలని డిమాండ్

వాజేడు/ చిట్యాల/ కాటారం/ మహదేవపూర్ (కాళేశ్వరం)/ టేకుమట్ల/ మొగుళ్లపల్లి/ ఏటూరునాగారం, జనవరి 21 : రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామసభలు మంగళవారం నిరసనలు, నిలదీతల మధ్య కొనసాగాయి. సంక్షేమ పథకాల అమలు కోసం మంగళవారం ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు గ్రామ సభలు నిర్వహించారు. అయితే అనర్హులకే ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరయ్యాయని ప్రజలు అభ్యంతరం తెలిపారు. అర్హులకు బదులు అనర్హుల పేర్లు లబ్ధిదారుల జాబితా పచ్చాయంటూ వారితో వాగ్వాదానికి దిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచినా ఆరు గ్యారెంటీలే అమలు చేయడంలేదని నిరసన వ్యక్తం చేశారు. వాజేడు మండలం కొంగాల, ధర్మవరం, టేకులగూడెం, నాగారం గ్రామాల్లో కోసం మంగళవారం గ్రామసభలు అధికారులు ప్రారంభించారు. ప్రజల నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. కాగా కొంగాల జీపీ పరిధి జగన్నాథపురంలో ఆరు గ్యారెంటీలపై మండల ప్రత్యేక అధికారి సర్దార్‌సింగ్, ఎంపీవో శ్రీకాంత్ నాయుడు, అధికారులను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెనుమల్లు రామకృష్ణారెడ్డి, గ్రామ మహిళలు నిలదీశారు. అర్హులకు పథకాలు అందేలా చూస్తామని, సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని అధికారులు వారికి సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీరాముల శ్రీనివాస్, ఎస్సై రాజ్‌కుమార్, గిర్దావరి కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి చాట్ల ప్రభాకర్ పాల్గొన్నారు. చిట్యాలలో నిర్వహించిన గ్రామ సభలో నిజమైన లబ్ధిదారుల పేర్లు రాలేదని అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ విజయలక్ష్మిని ప్రశ్నించారు. పేదలకు లబ్ధి చేకూరడం లేదని గ్రామానికి చెందిన వల్లాల ప్రవీణ్, గోల్కొండ సురేశ్, మైదం శ్రీకాంత్, ముత్యాల వినోద నిలదీశారు. చిట్యాల మండల కేంద్ర పరిధిలో రీసర్వే చేయించి నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని బాధితులు కోరారు. కాటారం మండలంలోని మేడిపల్లి, మద్దులపల్లి, కాటారం, రేగులగూడెం, ధర్మాసాగర్, శంకరాంపల్లి గ్రామ పంచాయతీల పరిధిలో జరిగిన గ్రామ సభల్లో అధికారులను ప్రజలు నిలదీశారు. కాటారంలో జరిగిన గ్రామ సభలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డీఆర్డీవో నరేష్ ఎదుట ప్రజలకు మద్దతుగా బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, నాయకులు మానెం రాజబాబు, మాచర్ల రాజనారాయణ, రాజు, శ్రీకాంత్, మహేందర్, పలువురు నాయకులు నిరసన తెలిపారు. పేదలకు, అర్హులకు అన్యాయం చేస్తూ అనర్హులకు సంక్షేమ పథకాలు ఇస్తున్నారని వాగ్వాదానికి దిగారు. సంవత్సరం క్రితం ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారు ఇప్పుడు మళ్లీ చేసుకోవాలని అనడం ఏమిటని ప్రశ్నించారు. లబ్ధిదారుల ఎంపిక లోపబూయిష్టంగా జరిగిందనీ, పారదర్శకత అంతా కొరవడిందని ఆరోపించారు. అధికారులు బాధ్యతయుతంగా వ్యవహరించి అనర్హులను జాబితా నుంచి తొలగించి అర్హులకు పథకాలు అందేలా చూడాలని డిమాండ్ చేశారు. సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, మండల ప్రత్యేకాధికారి, డీఆర్‌డీవో నరేశ్ మాట్లాడుతూ ప్రజల అభ్యంతరాలపై విచారణ చేసి అనర్హులు ఉంటే తొలగించి దరఖాస్తు చేసుకున్న అర్హులందరికి పథకాలు అందేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో బాబు, ఎంపీవో వీరస్వామి, డీటీ రామ్మోహన్, ఏవో పూర్ణిమ, ఏపీవో వెంకన్న, ఆర్ఐ వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. మహదేవపూర్ మండలం మద్దులపల్లి, ఎల్కేశ్వరం, బ్రాహ్మణపల్లి, ఎన్కపల్లి, సంద్రుపల్లి గ్రామాల్లో అధికారులు ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించారు. బ్రాహ్మణపల్లితో పాటు పలు గ్రామాల్లో రైతు భరోసాలో తమ పేర్లు తొలగించడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తామని, ఇది నిరంతర పక్రియ అని మండల ప్రత్యేక అధికారి, డీఎల్‌పీవో వీరభద్రయ్య తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, డీటీ కృష్ణ, ఏవో సుప్రజ్యోతి, ఎంపీవో ప్రసాద్, జీపీ కార్యదర్శులు పాల్గొన్నారు. టేకుమట్ల మండలం బూర్నపల్లి, పెద్దంపల్లి, పంగిడిపల్లి, ఆశిరెడ్డిపల్లి, టేకుమట్ల గ్రామాల్లో అధికారులు గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు అర్హత లిస్టులో తమ పేర్లు ఎందుకు రాలేదని అధికారులను ప్రశ్నించారు. ప్రజా పాలనలో దరఖాస్తులు ఇచ్చినా మళ్లీ ఇవ్వాలనం ఏంటని నిరసన తెలిపారు. మొగుళ్లపల్లి మండలం బంగ్లాపల్లి, చింతలపల్లి, ఇప్పలపల్లి, కాసులపహాడ్, నర్సింగపూర్ గ్రామాల్లో అధికారులు గ్రామ సభలు నిర్వహించారు. అర్హులైన తమ పేరు లబ్ధిదారుల జాబితాలో ఎంధుకు రాలేదని ప్రజలు అధికారులను ప్రశ్నించారు. పేదలందరికీ న్యాయం చేయాలని ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మండల స్పెషల్ ఆఫీసర్ సునీతకు వినతిపత్రం ఇచ్చారు. ఏటూరునాగారం మండలం చెల్పాక, అల్లంవారి ఘనపురం, చిన్నబోయినపల్లి గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన గ్రామ సభలో పలువురు లబ్దిదారులు తమను వివిధ పథకాల కింద ఎంపిక చేయడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. సర్వేలో తన పెంకుటిల్లు ఫోటో తీశారని, నిజానికి తనకు ఇల్లులేదని చెప్పినప్పటికీ జాబితాలో తన పేరు రాకుండా ఇండ్లు ఉన్న వారికే పేర్లు వచ్చాయని అప్సర్‌బీ అనే మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం తనకు ఎలాంటి భూమి లేనప్పటికి గుంటన్నర భూమి ఉన్నట్లు చూపించడంతో తాను ఆ పథకానికి ఎంపిక కాలేదని మరో మహిళ ఎండీ హసినా ఆవేదన వ్యక్తం చేశారు. అల్లంవారి ఘనపురంలో నిర్వహించిన గ్రామ సభలో పలువురు రైతులు మాట్లాడుతూ వాగు ప్రవాహంతో తమ పంట భూముల్లో ఇసుక మేటలు వేశాయని, దీంతో రైతు బంధు నిలిపివేసేందుకు అధికారులు సర్వే చేస్తున్నారని, తాము తీవ్రంగా నష్టపోయినందున రీ సర్వే చేసి రైతు బంధు అందించే విధంగా చూడాలని కోరారు. గ్రామ సభల్లో పాల్గొనేందుకువచ్చిన అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జీ స్పందించి మాట్లాడుతూ ప్రజలు ఆందోళన చెందవద్దని, జాబితాలో పేర్లు లేకుంటే అధైర్యపడవద్దని, అందరు తిరిగి ధరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని, పథకాలు అందరికి అందేలా చూస్తామని పేర్కొన్నారు. సమావేశాల్లో ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, మండల ప్రత్యేక అధికారి రాంపతి, ఎంపీడీఓ రాజ్యలక్ష్మి, తహసీల్దార్ జగదీశ్వర్, వ్యవసాయ శాఖ అధికారి వేణుగోపాల్, సీఐ, ఎస్సై, పాల్గొన్నారు.



చిట్యాల : గ్రామసభలో న్యాయం చేయాలని అదనపు కలెక్టర్ విజయలక్ష్మిని అడుగుతున్న గ్రామస్తులు

కాటారం: అధికారులతో వాగ్వాదం చేస్తున్న ప్రజలు, నాయకులు

వాజేడు : కొంగాల జీపీలో ఆరు గ్యారెంటీలపై అధికారులను నిలదీస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి

బొందయ్య కుటుంబానికి పుట్ట మధు పరామర్శ

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

కాటారం, జనవరి 21: మండలకేంద్రానికి చెందిన పులి బొందయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ మంగళవారం పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకుడు జక్కు రాకేశ్ , మండల ఇన్‌చార్జి జోడు శ్రీనివాస్ , యూత్ మండల అధ్యక్షుడు రామిల్ల కిరణ్ , నాయకులు మందల లక్ష్మిరెడ్డి, గాలి సదువలి, చీమల వంశీ, చాకినాల రాజయ్య, మెడిగడ్డ దుర్గారావు, తుంబర్ల రమణ, బోడ తిరుపతి, మానెం రాజబాపు, చందా శ్రీనివాస్, గడ్డం చిన్న చంద్రయ్య, పోడేటి లింగయ్య, రామిల్ల రాజు, మాచర్ల నారాయణ, గాడిపల్లి రవి, శేఖర్ ఉన్నారు.

మందుల కొరత రాకుండా చూసుకోవాలి

భూపాలపల్లి డీఎంహెచ్‌వో మధుసూదన్

భూపాలపల్లి రూరల్, జనవరి 21 : ఆసుపత్రుల్లో మందుల కొరత లేకుండా డాక్టర్లు, ఫార్మసిస్టులు అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌వో సీహెచ్ మధుసూదన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఫార్మాసిస్టులు, నర్సింగ్ ఆఫీసర్లకు ఈ ఔషధిపై టీజీఎంఎస్ఐడీసీ, ఆరోగ్యశాఖ సంయుక్తంగా వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో ఎక్కడా మందుల కొరత రాకుండా సమన్వయంగా పని చేయాలన్నారు. ఈ ఔషధి అమల్లో నిర్లక్ష్యం చేయొద్దని జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవిని ఆదేశించారు. పూర్వపు ఉమ్మడి జిల్లాల సెంట్రల్ మెడిసిన్ స్టోర్ ఇన్‌చార్జి ఫార్మాసిస్టు ఉప్పు భాస్కర్‌రావు మాట్లాడుతూ వైద్యాధికారులు, ఫార్మాసిస్టులు, నర్సింగ్ అధికారులు సమన్వయంగా అవసరానికి తగినట్టు వార్షిక ఇండెంట్లను పెట్టాలన్నారు. వర్క్‌షాప్‌లో జిల్లా సీఎంఎస్ ఫార్మసీ సూపర్‌వైజర్ పద్మజా దేవి, జిల్లా డేటా మేనేజర్ మధుబాబు, సీఎంఎస్ఐటీ సెల్ ఆపరేటర్లు రజినీకాంత్, క్రాంతికుమార్ పాల్గొన్నారు.

ఉచిత కోచింగ్‌కు దరఖాస్తు చేసుకోవాలి

ములుగురూరల్, జనవరి 21 : బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో బ్యాంకు ఉద్యోగాల ఉచిత కోచింగ్‌కు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి రవీందర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 7981152070 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

సోలార్ విద్యుత్‌పై కొనసాగుతున్న సర్వే

ములుగురూరల్, జనవరి 21 : ములుగు మండలం జగ్గన్నపేట గ్రామంలో విద్యుత్ అధికారులు చేపడుతున్న సోలార్ మోడల్ విలేజ్ సర్వే మంగళవారం సైతం కొనసాగింది. విద్యుత్ వినియోగదారులను కలిసి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆ శాఖ డీఈఈ ఆపరేషన్ నాగేశ్వర్ రావు, ఏడీఈ వేణుగోపాల్, ఏఈ రవి, ఏఏవో శీనయ్య, సబ్ ఇంజినీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

గొలుసుకట్టు వ్యాపారాల జోలికి పోవద్దు

భూపాలపల్లి ఎస్పీ కిరణ్‌ఖరే

భూపాలపల్లి రూరల్, జనవరి 21 : గొలుసుకట్టు వ్యాపారాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మల్టీలెవెల్ వ్యాపారాలు పెరుగుతున్నాయని, వాటి జోలికి పోవద్దని ఎస్పీ కిరణ్‌ఖరే మంగళవారం ఒక ప్రకటనలో ప్రజలకు సూచించారు. చైన్ సిస్టం మార్కెటింగ్ వ్యాపారాల ద్వారా ఆర్థికపరమైన మోసాలు జరుగుతున్నాయని, ఎక్కువ మంది ఏజెంట్లను చేర్పిస్తే రివార్డులు, పాయింట్లు లభిస్తాయని సైబర్ నేరగాళ్లు ఆశ చూపుతారని, ఆలాంటి వారి మాయమాటలు నమ్మి అత్యాశకు పోతే భారీగా ఆర్థిక నష్టం జరుగుతుందని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే అబద్ధపు ప్రకటనలతో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆర్థిక మోసాలపై వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్ 1930, జిల్లా సైబర్ సెల్ వాట్సప్ నెంబర్ +918712658154కు, పోలీసు స్టేషన్‌లో గాని ఫిర్యాదు చేయాలని ఎస్పీ కోరారు.

లారీని ఢీ కొట్టిన కారు : ఒకరికి తీవ్ర గాయాలు

గణపురం, జనవరి 21 : చెల్పూర్ ప్రధాన రహదారిపై ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టిన ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి.. ములుగు జిల్లా మేడారం గ్రామానికి చెందిన గండికోట అఖిల్ మరో నలుగురితో కలిసి జిల్లా వందపడకల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బంధువును చూసేందుకు కారులో వచ్చారు. వారిని ఆసుపత్రి వద్ద వదిలేసిన అఖిల్ చెల్పూర్‌కు వచ్చి తిరిగి భూపాలపల్లికి వెళ్తుండగా హెచ్‌పీ పెట్రోల్ బంక్ సమీపంలో ఆగి ఉన్న లారీని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం నుజ్జు నుజ్జు అవడంతో పాటు అఖిల్ కారులో ఇరుక్కపోయాడు. తీవ్రంగా గాయపడిన అతడిని స్థానికులు 108 వాహనంలో వంద పడకల ఆసుపత్రికి తరలించారు. అఖిల్ పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

కాటారం, జనవరి 21 : మండలకేంద్రం శివారులో 353 (సీ) జాతీయ రహదారిపై మంగళవారం గుర్తు తెలియని లారీ ఢీకొన్న ప్రమాదంలో ధన్వాడ గ్రామానికి చెందిన తులిసెగారి తిరుపతి, తులిసెగారి చిన్న సమ్మయ్య, దాతు రాజయ్య గాయపడ్డారు. గ్రామస్తులు, స్థానికుల కథనం ప్రకారం.. కొత్తపల్లి సమీపంలోని ఫంక్షన్ హాల్‌లో ఫంక్షన్‌కు హాజరైన వారు బైక్‌పై ధన్వాడ కు తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో మండలకేంద్రం శివారులోని వడ్లోనివాగు వద్ద భూపాలపల్లి నుంచి కాటారం వైపు వెళ్తున్న లారీ బైక్‌ను తాకడంతో ముగ్గురు ఎగిరి రోడ్డుపై పడిపోయారు. తిరుపతి తల, ముఖానికి తీవ్ర గాయాలు కావడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. సమ్మయ్య, రాజయ్యకు సైతం తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో భూపాలపల్లి 100 పడకల దవాఖానకు తరలించారు. తీవ్రంగా గాయపడి పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతిని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాద వివరాలు తెలుసుకున్నారు.

పాదయాత్రగా వచ్చి కలెక్టర్ ఎదుట ధర్నా

ములుగురూరల్, జనవరి 21 : తమకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు వచ్చే నెలలో జరిగే బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ములుగు మండలం జంగాలపల్లి నుంచి కలెక్టరేట్ వరకు ఐదు కిలో మీటర్లు ఆశవర్కర్లు మంగళవారం పాదయాత్ర నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి పలు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ కార్యాలయ అధికారి రాజ్‌కుమార్ అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకుడు గుండెబోయిన రవి గౌడ్, ఆశావర్కర్లు నీలాదేవి, మంజుల, దేవి, సరిత, శాంతకుమారి, సత్యవతి, నాగమణి, రమాదేవి, కవిత, పాప, శ్రావ్య, మాధవి, రజిత, చంద్రకళ, పూర్ణ, సౌజన్య పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

భూపాలపల్లి రూరల్, జనవరి 21 : సంవత్సరం గడుస్తున్నా బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి కాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని నాగారం గ్రామ ప్రజలు తెలిపారు. మంగళవారం భూపాలపల్లి మండలం నాగారం గ్రామస్తులు మాట్లాడారు. నాగారం నుంచి కిష్టపూర్ గ్రామానికి వెళ్లడానికి గత సంవత్సరం కాంట్రాక్టర్ బ్రిడ్జి పనులు ప్రారంభించారన్నారు. ఇప్పటి వరకు పనులు పూర్తి కాక పోవడంతో పంట పొలాలకు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. పనులు సైతం నాసిరకంగా చేపడుతున్నారని, సంబంధిత అధికారులు పరిశీలించి కాట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామస్తులు తిరుపతి, శ్రీకాంత్, సంతోష్, సత్యం, రవీందర్, పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆగదు

ఆర్టిజన్ కార్మికుల రాష్ట్ర జేఏసీ కన్వీనర్ వజీర్

గణపురం, జనవరి 21 : ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆగదని రాష్ట్ర జేఏసీ కన్వీనర్ ఎంఏ వజీర్ అన్నారు. తెలంగాణ విద్యుత్ ఆర్టీజన్ కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు మంగళవారం కేటీపీపీ జేఏసీ కన్వీనర్ అల్లం ఓదెలు, బీరెల్లి రాజు ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు రెండో రోజుకు చేరాయి. రాష్ట్ర జేఏసీ కన్వీనర్ ఎంఏ వజీర్, స్టేట్ ఫైనాన్షియల్ సెక్రటరీ సుంకర సదానందం హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాదయాత్రల సందర్భంగా కాంగ్రెస్ నేతలు అధికారంలోకి వచ్చిన తర్వాత పర్మినెట్ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటికీ అమలు చేయలేదన్నారు. దీక్షలకు వివిధ ట్రేడ్ యూనియన్ నాయకులు 1535 కేటీపీపీ రీజినల్ అధ్యక్షులు శ్రీనివాస్, వేణు, సీఐటీయూ జెన్‌కో సెక్రటరీ చిలువేరు మల్లయ్య, రీజినల్ జేఏసీ నాయకులు కోల శ్యాం, వొనపాకల సంపత్, కోశాధికారి మణి సంఘీభావం తెలిపారు. రిలే దీక్షలో సూర శశాంక్, రమేశ్, కిరణ్, రవి, మధుసూదన్, రత్నాకర్, రతన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

LOSS OF PASSPORT

★ I, NITESH MUNDADA, S/o VENUGOPAL MUNDADA, R/o H.No. 8-4-71, Sri Krishna Colony, Station Road, WARANGAL Dist., TG, have Lost the Passport bearing No. B3795251. while travelling from my house to Polavari Street, Girmajipet by bike. If anyone is found, please inform me at the above address and contact M: +91 99083 50505
NTW-17465

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

కాళేశ్వరముక్తీశ్వర ఆలయ గర్భ గుడిలో

అనుమతి లేకుండా భక్తిపాట చిత్రీకరణ

విధుల్లో ఉన్న అర్చక స్వామికి నోటీసులు జారీ

మహదేవపూర్(కాళేశ్వరం), జనవరి 21 : మండలంలోని కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో అనుమతి లేకుండా భక్తిపాటను చిత్రీకరించారు. దీంతో ఆలయ అధికారులు విధుల్లో ఉన్న అర్చకుడికి మంగళవారం నోటీసులు జారీ చేశారు. వివరాల్లోకి వెళితే.. సోమవారం ప్రముఖ గాయని మధుప్రియ శివరాత్రి నేపథ్యంలో కాళేశ్వర ముక్తీశ్వర స్వామి గర్భగుడిలో నృత్యాలతో భక్తి పాటను చిత్రీకరించారు. దీంతో గుడిలో అపచారం జరిగిందంటూ భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో స్పందించిన ఆలయ అధికారులు విచారణ చేపట్టారు. కాగా, ఆ సమయంలో విధుల్లో ఉన్న ఆలయ అర్చకస్వామి రామకృష్ణకు నోటీసులు అందజేశారు.

శిలా ఫలకం ధ్వంసంపై పోలీసులకు ఫిర్యాదు

మంగపేట, జనవరి 21 : మండలంలోని మారుమూల గ్రామం అబ్బాయిగూడెం వద్ద రూ.1.20 కోట్లతో బీటీ రోడ్డు నిర్మించాలని గత ఏడాది నవంబర్ 26న ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఇటీవల గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. మంగళవారం పీఆర్ డీఈ నరేశ్ బాబు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సూరి తెలిపారు.

విద్యార్థులు చదువుపై ఆసక్తి చూపాలి

విద్యార్థులకు సైకిళ్లు అందజేస్తున్న ఆదిత్యనాథ్‌దాస్

మంగపేట, జనవరి 21 : విద్యార్థులు చదువుపై ఆసక్తి చూపాలని రాష్ట్ర ఇరిగేషన్ విభాగం ప్రభుత్వ సలహాదారు ఆదిత్యనాథ్‌దాస్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని జడ్పీ ఉన్న పాఠశాల నుంచి గంపోనిగూడెం వరకు అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో నిర్వహించిన వన్‌కే రన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం వన్‌ఫర్ వన్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్, నళిని స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్రభుత్వ పాఠశాలు, జూనియర్ కళాశాలకు చెందిన 100 మంది విద్యార్థులకు రూ.7లక్షల విలువ చేసే సైకిళ్లను ఆయన అందజేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ కుమారస్వామి, నళిని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు విష్ణుకుమార్‌శర్మ, ఎంఈవో మేనక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

మహదేవపూర్, జనవరి 12 : స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశ